మహానగరంగా తీర్చిదిద్దుదాం

- కొత్త పరిశ్రమలతో రామగుండంను విస్తరించుకుందాం
- ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్‌ఠాకూర్
- రూ.211.22 కోట్ల బల్దియా బడ్జెట్‌కు ఏకగ్రీవ ఆమోదం

మాట్లాడుతున్న ఎమ్మెల్యే మక్కాన్ సింగ్

కోల్‌సిటీ, ఫిబ్రవరి 22: రామగుండం కార్పొరేషన్‌ను మహానగరంగా తీర్చిదిద్దుకుందామని, ఇందుకు అందరూ సహకరించాలని ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్‌ఠాకూర్ కోరారు. రామగుండం కార్పొరేషన్ కార్యాలయంలో గురువారం 2024-25 బడ్జెట్ రూపకల్పనకు 8వ ప్రత్యేక సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎమ్మెల్యే హాజరయ్యారు. వచ్చే ఆర్థిక సంవత్సరానికి రూ.211 కోట్ల 22లక్షల 27వేల అంచనాలతో రూపొందించిన బడ్జెట్‌కు సమావేశం ఏకగ్రీవ ఆమోదం తెలిపింది. ఇందులో అంచనా వ్యయం రూ.196 కోట్ల 42 లక్షల 41వేలు కాగా మిగులు రూ. 14,79, 86,000 ప్రతిపాదించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. రాజకీయాలకు అతీతంగా ప్రజాప్రతినిధులు సమష్టిగా నగర అభివృద్ధిపై దృష్టి సారించాలన్నారు. అభివృద్ధికి అవసరమయ్యే నిధులు తీసుకవచ్చే బాధ్యత తాను తీసుకుంటానని తెలిపారు. నగర ప్రధాన వ్యాపార కేంద్రమైన లక్ష్మీనగర్‌ను సంపూర్ణంగా అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. నగర పాలక సంస్థపై ఆర్థిక భారం పడకుండా సింగరేణితో సమ్మక్క సారలమ్మ జాతర ఏర్పాట్లు చేయించినందుకు మేయర్ అనిల్ కుమార్ ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. గతంలో కంటే బడ్జెట్ అంచనాలను కొద్దిగా తగ్గించినట్లు తెలిపారు. మేయర్ ఆలోచనలకు అనుగుణంగా పాలక వర్గ సభ్యుల సహకారంతో బాధ్యతగా పని చేస్తామని కమిషనర్ సీహెచ్ శ్రీకాంత్ తెలిపారు. కార్పొరేటర్లు, కో-ఆప్షన్ సభ్యులు, అధికారులు ఉన్నారు.

అభివృద్ధి పనుల పర్యవేక్షణ

జ్యోతినగర్(రామగుండం), ఫిబ్రవరి 22: నగరంలోని 20 డివిజన్ రైల్వేస్టేషన్ ఏరియాలో చేపడుతున్న అభివృద్ధి పనులను ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ పరిశీలించారు. పనులను త్వరగా పూర్తి చేయాలని మేయర్ అనిల్‌కుమార్, కమిషనర్ శ్రీకాంత్‌కు సూచించారు. పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని కాంట్రాక్టర్, అధికారులను ఆదేశించారు. ఇక్కడ కార్పొరేటర్ కన్నూరి సతీశ్‌కుమార్ ఉన్నారు.

రామునిగుండాలను సందర్శించిన కేంద్ర బృందం

రాముని గుండాల కొండంపై అధికారులు

జ్యోతినగర్(రామగుండం), ఫిబ్రవరి 22: రామగుండంలోని రాముని గుండాల కొండను కేంద్ర మంత్రిత్వ శాఖ ఉన్నతాధికారులు గురువారం సందర్శించారు. ఎన్టీపీసీ, సింగరేణి సందర్శనకు వచ్చిన కేంద్ర మంత్రిత్వ శాఖ అధికారులు రాముని గుండాల కొండపై ఉన్న వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. ఆలయన చారిత్రక నేపథ్యం గురించి ఆలయ కమిటీ ప్రధానకార్యదర్శి మేడి తిరుపతిని అడిగి తెలుసుకున్నారు. ఇక్కడ కేంద్ర అటవీ, పర్యావరణ, వాతావరణ మార్పు మంత్రిత్వశాఖ చైర్మన్ శరత్‌సింగ్ నేగి, సభ్యులు లలిత్ కపూర్, సీఈఏ అండ్ మెంబర్, ఈఏసీ(థర్మల్ అండ్ కోల్ మైనింగ్) చీఫ్ ఇంజినీర్ మహిపాల్ సింగ్, ఎంఈఎఫ్‌అండ్ సీసీ డైరెక్టర్ కే తరుణ్ ఉన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
PLOT FOR SALE

★హయత్ నగర్, పెద్ద అంబర్‌పేట్, కోహెడ, బాటసింగారం, శ్రీమిత్ర, జనచైతన్య, మౌంట్ ఒపేర, గ్రీన్ సిటీ, సుచిరిండియాలో ప్లాట్లు కొనబడును. నో Brokrs. 9553973999 / 6303049720.
NT-313892
NAME CHANGE
★Sahanaz Fathima, D/o. Gous Moinoddin H.No. 6-4-111/1 Vidyanagar, Sircilla Town & Mandal, Rajanna Sircilla Dist. My Name & Father Name was changed as Mohammad Shahenaz D/o Mohammad Ghouse Mohiuddin.
NTK-317472
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.
Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

పోడు భూములకు పట్టాలు ఇవ్వాలి

పెద్దపల్లి టౌన్, ఫిబ్రవరి 22: కాంగ్రెస్ ప్రభుత్వం పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్‌కుమార్ డిమాండ్ చేశారు. పెద్దపల్లిలోని బీజేపీ జిల్లా కార్యాలయంలో విజయ సంకల్ప యాత్ర వాల్‌పోస్టర్‌ను గురువారం విడుదల చేశారు. ఈ నెల 25న విజయ సంకల్ప బస్సు యాత్ర కాల్వశ్రీరాంపూర్‌కు చేరుకుంటుందన్నారు. ఈ యాత్రకు పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. జిల్లా అధ్యక్షుడు చందుపట్ల సునీల్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

పారిశుధ్య పనుల పరిశీలన

సుల్తానాబాద్, ఫిబ్రవరి 22 : పరిసరాల శుభ్రతకు ప్రజలు సహకరించాలని మున్సిపల్ కమిషనర్ కట్ల వేణుమాధవ్ ప్రజలను కోరారు. ప్రధాన రహదారితో పాటు పలు కాలనీల్లో పారిశుధ్య పనులను పరిశీలించారు. ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలన్నారు. ఆయన వెంట శానిటరీ ఇన్‌స్పెక్టర్ శ్రావణ్, మున్సిపల్ సిబ్బంది తదితరులున్నారు.

రైతులను శత్రువులుగా పరిగణిస్తున్న కేంద్రం

అంతర్గాం, ఫిబ్రవరి 22: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రైతులను శత్రువులుగా పరిగణిస్తున్నదని అఖిల భారత రైతు కూలీ సంఘం అధ్యక్షుడు మేరుగు చంద్రయ్య అన్నారు. పంజాబ్-హర్యానా సరిహద్దుల్లో ఖనౌరీ వద్ద శాంతియుతంగా నిరసన తెలుపుతున్న రైతులపై కాల్పుల ను ఖండించారు. అఖిల భారత రైతు కూలీ సంఘం నాయకులు గురువారం కళ్లకు గంతలకు కట్టుకొని నిరసన తెలిసారు. కాల్పుల్లో శుభకరన్ సింగ్ అనే యవకుడు మృతి చెందాడని, దాదాపు 160 మంది రైతులు గాయపడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. బాధిత కుటుంబాన్ని ఆదు కోవాలని, కాల్పులకు ఆదేశించిన అధికారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు కొల్లూరి మల్లేశ్, రాజ కొమురయ్య, రామస్వామి, రమేశ్, కృష్ణ పాల్గొన్నారు.

విప్ అడ్లూరికి పరామర్శ

ధర్మారం,ఫిబ్రవరి22: హైదరాబాద్‌లోని యశోద హాస్పిటల్ చికిత్స పొందుతున్న ప్రభుత్వ విప్,ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌ను పలువురు నాయకులు గురువారం పరామర్శించారు. ధర్మారానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు జంగ మహేందర్ యాదవ్ లక్ష్మణ్ కుమార్ త్వరగా కోలుకొని తిరిగి ప్రజాసేవలోకి రావాలని కోరుకుంటూ మధ్యప్రదేశ్‌లోని ఉజ్జయినిలో గల శక్తిపీఠం ఆలయంలో ప్రత్యేకంగా అర్చన చేయించాడు. బొట్టు, కంకణం, ప్రసాదాన్ని విప్ అడ్లూరికి అందజేశారు.

కాల్వశ్రీరాంపూర్ : అమ్మవారిని తీసుకువస్తున్న కోయ పూజారులు

ఓదెల : కొలనూర్‌లో కంకవనం కింద నుంచి వెళ్తున్న భక్తులు

ధర్మారం : అమ్మవారిని దర్శించుకుంటున్న మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్

తల్లుల దర్శనానికి తరలివచ్చిన భక్తులు

- గద్దెకు చేరిన సమ్మక్క తల్లి
- అమ్మవార్లను దర్శించుకున్న ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు

ఎలిగేడు : అమ్మవార్లను దర్శించుకుంటున్న ఎమ్మెల్యే విజయరమణారావు

ఫర్టిలైజర్‌సిటీ, ఫిబ్రవరి 22: గోదావరిఖనిలోని జనగామ గోదావరి ఒడ్డున సమ్మక్క-సారలమ్మ జాతరలో గురువారం రాత్రి సమ్మక్కను కోయ పూజారులు గద్దెపైకి తరలించారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి డప్పుచప్పులతో తీసుకువచ్చి జాతరలో గద్దెపై ప్రతిష్ఠించారు. సమ్మక్క గద్దెకు చేరుకోవడంతో భక్తులు ఒక్కసారిగా పూనకాలతో ఊగిపోయారు. జాతర రెండో రోజు కూడా భక్తులు వేలాది సంఖ్య లో తరలివచ్చి అమ్మవార్లకు నిలువెత్తు బంగారం(బెల్లం) సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.

సుల్తానాబాద్‌రూరల్ :నీరుకుళ్ల లో సమ్మక్కను తీసుకువస్తున్న కోయ పూజారులు

గద్దెకు చేరిన సమ్మక్క తల్లి

అంతర్గాం, ఫిబ్రవరి 22: గోలివాడ జాతరలో సమ్మక్క తల్లి గురువారం సాయంత్రం గద్దెకు చేరుకుంది. జాతర సమీపంలోని కంకవనంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. డప్పు చప్పుళ్లతో కోయ పూజారులు, ఉత్సవ కమిటీ బాధ్యులు హనుమాన్‌రెడ్డి, కోల రామ్మూర్తి గౌడ్, ఆవుల గోపాల్ యాదవ్ అమ్మవారిని గద్దెకు చేర్చారు. రామగుండం సీఐ ప్రవీణ్‌కుమార్, ఎస్ఐ వెంకటస్వామి బందోబస్తు ఏర్పాటు చేశారు.

వనదేవతలను దర్శించుకున్న ఎమ్మెల్యే

పాలకుర్తి, ఫిబ్రవరి22: ఈసాలతక్కళ్లపల్లి, రాణాపూర్, వేంనూర్‌లోని సమ్మక్కను శివసత్తుల పూనకాల మధ్య గద్దెకు తరలించారు. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అమ్మవార్లను దర్శించుకున్నారు.ఈసాలతక్కళ్లపల్లి, వేంనూర్‌లో అమ్మ వార్లను ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్‌ఠాకూర్ దర్శించుకొని మొక్కులు చెల్లించారు. జాతరకు వచ్చే భక్తులకు సౌకర్యాలు కల్పించినట్లు ఎమ్మెల్యే తెలిపారు.

కాల్వశ్రీరాంపూర్, ఫిబ్రవరి22: మీర్జంపేట, పెగడపల్లిలో కోయపూజారులు సమ్మక్కను గద్దెలపై ప్రతిష్ఠించారు. అధికారులు, ప్రజాప్రతినిధులు అమ్మవార్లను దర్శించుకున్నారు. ఎంపీడీవో రామ్మోహనాచారి, తహసీల్దార్ జాహెద్‌పాషా, ఎంపీవో గోవర్ధన్, అధికారులు ఏర్పాట్లను పర్య వేక్షించారు. ఎస్ఐ ఓంకార్ బందోబస్తు ఏర్పాటు చేశారు.

జూలపల్లి మండలంలో..

జూలపల్లి, ఫిబ్రవరి 22 : అబ్బాపూర్, తేలుకుంట గ్రామాల్లోని పోశమ్మతల్లి, రామప్ప గుట్టల్లో సమ్మక్క తల్లిని గద్దెలపై ప్రతిష్ఠించారు. ఎమ్మెల్యే విజయరమణారావు వన దేవతలను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. స్థానిక పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఇక్కడ ఎంపీటీసీ సభ్యులు దండె వెంకటేశం, కత్తెర్ల శ్రీనివాస్, జాతర కమిటీ చైర్మన్లు పసునూటి శ్రీనివాస్, చొప్పరి శేఖర్, సర్పంచ్‌ల ఫోరం మాజీ మండల అధ్యక్షుడు దారబోయిన నరసింహం, నాయకులు నల్లాల కనకరాజ్, గాండ్ల చంద్రయ్య, బొడిగె లక్ష్మీనారాయణ, సొల్లు శ్యామ్, గొడిశెల ధర్మయ్య, కత్తెర్ల రాజేశం, జంగిలి లచ్చయ్య పాల్గొన్నారు.

అమ్మవార్లను దర్శించుకున్న మాజీ మంత్రి కొప్పుల

ధర్మారం,ఫిబ్రవరి 22: ధర్మారం,నందిమేడారం, బొట్లవనపర్తి, దొంగతుర్తి, ఎర్రగుంటపల్లి, కటికెనపల్లి, కొత్తూరు, చామనపల్లి, నర్సింగాపూర్‌లో కోయ పూజారులు సమ్మక్కను గద్దెలపైకి తీసుకువచ్చి ప్రతిష్ఠించారు. ఎర్రగుంటపల్లిలో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ వనదేవతలను దర్శించుకొని మొక్కులు సమర్పించారు. బీఆర్ఎస్ నాయకులు ఈశ్వర్‌ను సన్మానించారు. ప్యాక్స్ చైర్మన్ ముత్యాల బలరాంరెడ్డి, నాయకులు కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి, ఆవుల మల్లేశం, కొత్త మోహన్, ఆవుల శ్రీనివాస్, జీల్ల కనకయ్య, ఆవుల వేణు, శాతరాజుల సుమన్, వొడ్నాల రాజయ్య పాల్గొన్నారు.

పెండ్లిపోరు గుట్ట వరకు రోడ్డు నిర్మిస్తాం

ఎలిగేడు, ఫిబ్రవరి 22: ఎలిగేడు శివారులోని పెండ్లిపోరు గుట్టవద్ద సమ్మక్క-సారలమ్మ జాతర ప్రాంతానికి శాశ్వతంగా సీసీరోడ్డు సౌకర్యం కల్పిస్తామని ఎమ్మెల్యే విజయరమణారావు హామీ ఇచ్చారు. పెండ్లిపోరు గుట్ట వద్ద వనదేవతలకు ఎత్తు బంగారం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. కాంగ్రెస్ మండల అధక్షుడు సామ రాజేశ్వరరెడ్డి, బూర్ల వెంకటసత్యం పాల్గొన్నారు.

సుల్తానాబాద్ మండలంలో..

సుల్తానాబాద్ రూరల్, ఫిబ్రవరి 22 : మండలంలోని నీరుకుళ్ల, గర్రెపల్లి, నారాయణపూర్, తొగర్రాయిలో డప్పు చప్పుళ్లు, పోలీసుల భారీ బందోబస్తు మధ్య కోయపూజారులు సమ్మక్కను గద్దెపైకి తీసుకువచ్చారు. గర్రెపల్లిలో ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు ఎత్తు బంగారం(బెల్లం)తో మొక్కులు చెల్లించుకున్నారు. ఇక్కడ జాతర కమిటీ చైర్మన్లు నర్సయ్య, బొల్లం లక్ష్మణ్, మూల హరీశ్, శ్రీనివాస్, నాయకులు పాల్గొన్నారు.

పెద్దపల్లి మండలంలో..

పెద్దపల్లి రూరల్, ఫిబ్రవరి22: హన్మంతునిపేట, తుర్కలమద్ది కుంట, పెద్దకల్వలలో సమ్మక్కను గద్దెలపైకి తీసుకువచ్చారు. తల్లీబిడ్డలకు భక్తుల మొక్కులు చెల్లించుకున్నారు. తుర్కల మద్దికుంట లో ఎమ్మెల్యే విజయరమణరావు మొక్కులు చెల్లిం చుకున్నారు. పెద్దపల్లి పట్టణంలోని గాయత్రి విద్యా నికేతన్ పాఠశాల స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులు తుర్కల మద్దికుంటలో భక్తులకు వాటర్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. హనుమంతునిపేటలో గాయత్రి డిగ్రీ, పీజీ కళాశాల ఎన్ఎస్ఎస్ వలంటీర్లు సేవలు అందించారు.

ఘనంగా కంకవనం ఊరేగింపు

ఓదెల: ఫిబ్రవరి 22: కోయపూజారులు కొలనూర్‌లో గురువారం కంకవనాన్ని తీసుకువచ్చారు. పూజారుల ఆశీర్వచనం కోసం భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. జాతరలో ఓ బాలుడు గాంధీ వేషధారణతో భిక్షాటన చేశాడు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అధికారులు, పాలకవర్గం అన్ని ఏర్పాట్లు చేసింది.

ఘనంగా సమ్మక్క సారలమ్మ జాతర

ముత్తారం, ఫిబ్రవరి 22: ఓడేడ్, మైదంబండ, ఖమ్మంపల్లిలో సమ్మక్కను గద్దెలపై ప్రతిష్ఠించారు. జాతరలో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేశారు. ఎస్ఐ మధుసూధన్ రావు ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. మైదంబండలో జడ్పీటీసీ చెల్కల స్వర్ణలత అశోక్ అమ్మవారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు.

కమాన్‌పూర్, ఫిబ్రవరి 22: గుండారం, పెంచికల్‌పేటలో సమ్మక్క గద్దెకు చేరింది. మంథని ఆర్డీవో హనుమా నాయక్ గురువారం దర్శించుకున్నారు. అనంతరం ఏర్పాట్లపై ఉత్సవ కమిటీ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. ఇక్కడ ఎస్ఐ చంద్రశేఖర్, ఎంపీవో శేషయ్య సూరి, కార్యదర్శి నరేశ్, ఆర్ఐ సంధాని, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

జూలపల్లి : అబ్బాపూర్‌లో మొక్కులు చెల్లించుకుంటున్న భక్తులు

ఫర్టిలైజర్‌సిటీ : అమ్మవారికి హారతి ఇస్తున్న ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ దంపతులు

ఓదెల: కొలనూర్ లో సమ్మక్క రాకను పర్యవేక్షిస్తున్న ఏసీపీ కృష్ణ

భద్రకాళి ఆలయ అర్చకుడికి పురస్కారం

రామగిరి, ఫిబ్రవరి 22: సెంటినరీకాలనీలోని భద్రకాళి ఉపాసకులు, ఆగమ శాస్త్ర కోవిధుడు డాక్టర్ సముద్రాల విజయసారథి-మాధవి దంపతులకు అనురాగ దంపతుల పురస్కారాన్ని హైదరాబాద్‌లో బుధవారం ప్రధానం చేశారు. అన్యోన్యంగా ఉంటూ ఉమ్మడి కుటుంబాలకు ప్రతీకగా నిలుస్తున్న 10 జంటలకు శిఖరం ఆర్ట్ థియేటర్స్ రెండేళ్లకోసారి ఈ అవార్డును ప్రదానం చేస్తున్నది. ప్రముఖ రంగ స్థల నటుడు, యువ కళావాహిని అధ్యక్షుడు లంక లక్ష్మీనారాయణ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కేంద్ర మాజీ మంత్రి సముద్రాల వేణుగోపాల చారి, నిర్వాహకుడు కృష్ణ ఉన్నారు.

బంధువుల ఇంటికి వెళ్లొస్తూ..

పాలకుర్తి, ఫిబ్రవరి22 : తండ్రీ కొడుకులు బంధువులు సమ్మక్క మొక్కుల కోసం వెళ్లి వస్తుండగా బైక్ అదుపుతప్పి కాలువలో పడిపోవడంతో కొడుకు అక్కడికక్కడే మృతిచెందగా, తండ్రి తీవ్రంగా గాయపడ్డాడు. పాలకుర్తి మండలం ఈసాలతక్కళ్లపల్లి గ్రామంలో విషాదం నింపిన ఈ ఘటనకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి. గ్రామానికి చెందిన మానుపాటి సమ్మయ్య, తన కొడుకు రమేశ్(32)తో కలిసి బైక్‌పై బుధవారం సాయంత్రం అంతర్గాం మండలకేంద్రంలోని బంధువుల ఇంటికి సమ్మక్క మొక్కుల కోసం వెళ్లారు. తిరిగి వస్తున్న క్రమంలో అర్ధరాత్రి సమయంలో బుగ్గగుట్ట సమీపంలోని ఎస్సారెస్పీ కాల్వలో అదుపుతప్పి పడిపోయారు. దీంతో రమేశ్ తలకు బలమైన గాయం కావడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. తండ్రికి సమ్మయ్యకు తీవ్రగాయాలు కాగా, కొద్ది సేపటికి ఆయనే తేరుకుని బంధువులకు ఫోన్‌ద్వారా సమాచారం ఇచ్చాడు. దీంతో వారు వెంటనే 108కు సమాచారం ఇచ్చి సమ్మయ్యను మొదట గోదావరిఖనికి, అక్కడి నుంచి కరీంనగర్ ప్రభుత్వ దవాఖానకు తరలించారు. రమేశ్ మృతదేహాన్ని గోదావరిఖని మార్చురీకి తరలించారు. రమేశ్ కరీంనగర్ 7వ టౌన్ ఎస్‌పీడీసీఎల్ ఉద్యోగి కాగా, ఆయన భార్య అనిత ఆశ కార్యకర్తగా పనిచేస్తున్నది. వీరికి కూతురు, కొడుకు ఉన్నారు. గ్రామంలో జాతర నిర్వహిస్తున్న వేళ రమేశ్ మృతిచెందడంతో విషాదం అలుముకున్నది. కాగా, అంతర్గాం పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

లారీ ఢీకొని మరొకరు..

బసంత్‌నగర్ టోల్‌ప్లాజా వద్ద గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో రామగుండం ఎస్టీవో కార్యాలయం సబార్డినేట్ ఎంఏ ఖదీర్(53) మృతి చెందాడు. ఎస్ఐ స్వామి తెలిపిన వివరాలిలా ఉన్నాయి. ఖదీర్ మోటార్ సైకిల్‌పై రామగుండంకు వెళ్తుండగా టోల్‌ప్లాజా దాటిన తర్వాత లారీ వెనుక నుంచి ఢీకొంది. పక్కనే రోడ్డుపై ఎలాంటి హెచ్చరికలు లేకుండా మరో లారీని డ్రైవర్ జయకుమార్ నిర్లక్ష్యంగా పార్కింగ్ చేయడంతో ఖదీర్ ఆ లారీని తగిలి అక్కడికక్కడే చనిపోయాడు. సోదరుడు ఎంఏ జావిద్ ఫిర్యాదు మేరకు ప్రమాదానికి కారణమైన డ్రైవర్ పరంజిత్ సింగ్, లారీని నిర్లక్ష్యంగా రోడ్డు పక్కన పార్కింగ్ చేసిన మరో డ్రైవర్ జయకుమార్‌పై కేసునమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

బైక్ అదుపు తప్పి ఒకరికి గాయాలు

మంథని రూరల్, ఫిబ్రవరి 22: గుంజపడుగు సమీపంలో బైక్ అదుపు తప్పి కిందపడటంతో ఒకరికి గాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. సింగరేణి రిటైర్డ్ ఉద్యోగి తోట కొమురయ్య బైక్‌పై మంథనికి వస్తుండగా అదుపుతప్పి కింద పడటంతో తలకు బలమైన గాయాలయ్యాయి. స్థానికుల సమాచారంతో 108 సిబ్బంది వంశీధర్ రెడ్డి, హబీబ్ ప్రథమ చికిత్స చేసి గోదావరిఖనిలోని సింగరేణి ఏరియా హాస్పిటల్‌కు తరలించారు. కొమురయ్య వెంట సహాయకులు లేకపోవడంతో 108 సిబ్బంది ప్రత్యేక చొరవ తీసుకొని అతనిని దవాఖానలో చేర్పించారు. అతని వద్దనున్న దాదాపుగా రెండు తులాల బంగారు గొలుసు, పర్సు, ఫోనును అతని బంధువులకు అప్పగించారు.

కెనాల్ మరమ్మతుకు మంత్రి ఆదేశాలు

రామగిరి, ఫిబ్రవరి 22: బుధవారంపేట పరిధిలోని వ్యవసాయ భూములకు నీరందించే 8ఎల్-ఆర్ఎస్‌బీ డీ-83 కెనాల్‌కు మరమ్మతు చేపట్టాలని మంత్రి శ్రీధర్‌బాబు అధికారులను ఆదేశిం చారు. కెనాల్ పలు చోట్ల దెబ్బతిని చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందక రైతులు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని మాజీ సర్పంచ్ బుద్ధార్థి బుచ్చయ్య పటేల్ మంత్రి దృష్టికి తీసుకు వెళ్లారు. వెంటనే మరమ్మతు చేపట్టి రైతులను ఆదుకోవాలని మంత్రి అధికారులను ఆదేశించారు. ఇరిగేషన్ ఎస్ ఈ సత్యరాజ్ చంద్ర, డీఈ బలరాం, ఏఈ రాజేందర్, ఏఈ సుబ్బరామిరెడ్డి, అధికారులు గురువారం కెనాల్ మరమ్మతుకు సంబం ధించి కొలతలు తీసుకున్నారు. మాజీ సర్పంచ్ బుచ్చయ్య, ఎంపీపీ ఆరెల్లి దేవక్క కొమురయ్య మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.

నేడు మెజీషియన్స్ డే

కోల్‌సిటీ, ఫిబ్రవరి 22:ప్రపంచ ప్రఖ్యాత ఇంద్రజాలికుడు, పద్మశ్రీ పీసీ సర్కార్ జయంతిని పురస్కరించుకొని పెద్దపల్లిలో శుక్రవారం ఇంద్రజాలికుల దినోత్సవం నిర్వహించనున్నట్లు ఉమ్మడి జిల్లా మెజీషియన్స్ అసోసియేషన్ గౌరవాధ్యక్షుడు మేజిక్ రాజా, అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మల్లేశం, యతిరాజ్ కాస గురువారం ప్రకటనలో తెలిపారు. పెద్దపల్లి రిక్రియేషన్ క్లబ్ సౌజన్యంతో అమర్‌చంద్ కళ్యాణ మండపంలో వేడుకలు ఉంటాయని వివరించారు. ఇంద్రజాల ప్రదర్శనలతో పాటు సీనియర్ మెజీషియన్లకు సత్కారం చేయనున్నట్లు తెలిపారు. జిల్లాలోని ఇంద్రజాలి కులు పెద్ద సంఖ్యలో హాజరు కావాలని కోరారు.

ఆర్జీ-1 డీజీఎం బదిలీ

గోదావరిఖని, ఫిబ్రవరి 22: సింగరేణి ఆర్జీ-1 జీఎం కార్యాలయంలో డీజీఎం క్వాలిటీగా విధులు నిర్వహిస్తున్న ఎన్ శ్రీధర్ ఆర్కే-7కు బదిలీ అయ్యారు. ఈమేరకు గురువారం జీఎం శ్రీనివాస్ రిలీవింగ్ ఉత్తర్వులు అందజేశారు. అధికారులు శ్రీధర్‌ను సన్మానించారు. అధికారులు సేఫ్టీ రీజియన్ జీఎం కేవీ రావు, ఏజెంట్ సైదులు, ధన లక్ష్మి, ఆంజనేయ ప్రసాద్, అభిలాష్, శ్రీనివాస్, కిరణ్‌బాబు, వీరారెడ్డి ఉన్నారు.

భూ సమస్యలపై సమగ్ర నివేదిక సమర్పించాలి

కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్

మాట్లాడుతున్న కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్

పెద్దపల్లి, ఫిబ్రవరి 22: జిల్లాలోని భూ సమస్యల సంపూర్ణ సమాచారంతో పాటు, సమస్యల పరిష్కారానికి ధరణిలో చేయాల్సిన చేర్పులు, మార్పులు, చట్టాల సవరణ తదితర అంశాలపై నివేదికలను సిద్ధం చేయాలని కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్ అధికారులను ఆదేశించారు. భూసమస్యల పరిష్కారం, ధర ణి కమిటీ సమావేశానికి అందించాల్సిన నివేదిక రూపకల్పనపై కలెక్టరేట్‌లోని తన కార్యాలయంలో గురువారం అదనపు కలెక్టర్లు జీవీ శ్యామ్ ప్రసాద్ లాల్, జే అరుణశ్రీ తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్షించారు. జిల్లాలో భూ సమస్యలపై ధరణి, ప్రజావాణి ద్వారా వస్తున్న దరఖాస్తులు, పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ధరణిలో అందుబాటులో ఉన్న మాడ్యుల్స్‌లో వచ్చిన దరఖాస్తులు, వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై సమీక్షించారు. భూ సమస్యల పరిష్కారానికి ధరణి కమిటీ అన్ని జిల్లాల కలెక్టర్లతో సమావేశం నిర్వహించనుందన్నారు. ఇందుకోసం మండలాల వారీగా పెండింగ్ ధరణి దరఖాస్తులు, ప్రస్తుత పరిస్థితి, పెండింగ్‌లో ఉండడానికి గల కారణాలతో కూడిన నివేదిక రూపొందించాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. నిషేధిత జాబితాలో ఉన్న భూ ముల వల్ల వస్తున్న సమస్యలు, షెడ్యూల్ ఏరియా భూములు, రెవెన్యూ, అటవీ శాఖ మధ్య సమస్యలు, దేవాదాయ, వక్ఫ్ భూము ల, తదితర సమస్యల సంపూర్ణ సమాచారంతో నివేదికలు ఇవ్వాలని సూచించారు. పెద్దపల్లి, మంథని ఆర్డీవోలు సీహెచ్ మధుమోహన్, హనుమానాయక్, కలెక్టరేట్ ఏవో శ్రీనివాస్, తహసీల్దార్లు పాల్గొన్నారు.

గ్రామాలాభివృద్ధిపై శ్రద్ధ చూపాలి

గ్రామాలాభివృద్ధిపై అధికారులు శ్రద్ధ చూపాలని అదనపు కలెక్టర్ జే అరుణ శ్రీ సూచించారు. పంచాయతీల్లో తాగునీటి సరఫరా, ఉపాధి హామీ పనులు, విద్యుత్ బిల్లుల చెల్లింపు, పీఎం విశ్వకర్మ పథకం అమలు, సీసీ రోడ్ల నిర్మాణం, పన్నుల వసూలు, సెల్ టవర్ ట్రేడ్ లైసెన్స్ రెన్యూవల్‌పై కలెక్టరేట్ సమావేశ మందిరంలో సంబంధిత అధికారులతో అదనపు కలెక్టర్ సమీ